# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 20.12.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 195 ‖ వెల (Price) రూ.6.50 | పంచమి

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపాయి

**ఒక్కరోజే 19 పైసలు పతనం**

**డాలర్=రూ.85.13**

**గడిచిన 3 రోజుల్లో 33 పైసలు దిగువకు** › 11

**పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..**

శుక్రవారం, సూర్యోదయం: 6-41, సూర్యాస్తమయం: 5-46. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత ఋతువు మార్గశిర మాసం కృష్ణ పక్షం తిథి: పంచమి ఉదయం 10-49 వరకు, తదుపరి షష్ఠి. నక్షత్రం: మఖ రాత్రి 3-47 వరకు. వర్జ్యం: పగలు 2-54 నుంచి సాయంత్రం 4-37 వరకు. రాహుకాలం: ఉదయం 10-50 నుంచి పగలు 12-13 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-54 నుంచి ఉదయం 9-38 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-35 నుంచి పగలు 1-20 వరకు. అమృతకాలం: రాత్రి 1-12 నుంచి రాత్రి 2-55 వరకు.

కన్నుమిన్నూ కాననితనం.. ఏడాదిగా పాలన చేతగాక రాష్ర్టాన్ని పెంట పెంట చేసింది చాలక.. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న కేటీఆర్ మీద కాంగ్రెస్ ప్రభుత్వం కక్షగట్టింది. ఏదో కేసులో ఇరికించి జైల్లో పెట్టాలని గత ఏడాది కాలంగా మూర్ఖంగా కుట్రలు చేస్తూనే ఉన్నది. అధికారంలోకి రాగానే ఫోన్ ట్యాపింగ్ అన్నారు. తర్వాత జన్వాడ ఫాంహౌస్ అన్నారు. ఇంకోసారి డ్రగ్స్ కేసు అన్నారు. తొత్తు మీడియాతో ఏదో జరిగిపోయినట్టు ప్రచారాలు చేయించారు. అయినా ఎక్కడా ఏం దొరక్క జుట్టు పీక్కున్నారు. ఆఖరికి మహిళా మంత్రిని ఎదుట పెట్టి సభ్యసమాజం తలదించుకునేలా రోత మాటలు మాట్లాడించారు. నీలాప నిందలు వేశారు. చివరికి లగచర్ల కేసులో ఇరికించాలని చూశారు. అయినా ఏమీ చేయలేక ఇప్పుడు ఈ ఫార్ములా రేస్ కేసు అంటున్నారు.

ఏంటా ఫార్ములా-ఈ రేసు కేసు?.. అది హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ చిత్రపటంలో ఉంచిన మంచి నిర్ణయం. ఈ ఒప్పందంలో ఒక్క పైసా కూడా దుర్వినియోగం కాలేదు. ఎక్కడా అవినీతి జరుగలేదు. ఎవరికీ కమీషన్లు చెల్లించలేదు. పైగా ఇది కేటీఆర్‌కు వ్యక్తిగతంగా ఏ చిన్న ప్రయోజనం చేకూర్చేదీ కాదు. ఒక మంత్రిగా తన రాష్ట్రం కోసం, రాజధాని ప్రతిష్ఠ కోసం తపనతో చేసిన నిర్ణయం. ఇదేం దొంగచాటు ఒప్పందం కాదు. బాజాప్తా బ్యాంకు ద్వారా నగదు బదిలీ జరిగింది. సమాచార లోపం కారణంగా ఓ చిన్న సాంకేతిక ఇబ్బంది తలెత్తితే దాన్ని భూతద్దంలో చూపిస్తున్నారు.

ఫ్యాక్షనిస్టు మనస్తత్వాన్ని నిలువునా నింపుకున్న సర్కారు కేసుల కుట్రకు తెరలేపింది. తానే రద్దు చేసిన 'ఈ ఫార్ములా' రేస్ మీద తిరిగి కేసు నమోదు చేసింది. నాన్ బెయిలబుల్ కేసులు పెట్టింది. పరిపాలన చేతగాక అరెస్టులు, కేసులతో కాంగ్రెస్ సర్కారు చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్ ఎంతోకాలం సాగవని లగచర్ల రైతులకు బెయిల్‌తోనే స్పష్టమవడం లేదూ!





# సర్కారు కుట్ర
# కేటీఆర్‌పై కేసు



కేటీఆర్‌పై కేసును నిరసిస్తూ తెలంగాణ భవన్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు

రాష్ట్ర ప్రభుత్వం మమ్మల్ని రెచ్చగొట్టాలని చూసినా ప్రజాస్వామ్యయుతంగా న్యాయపరమైన మార్గాల్లోనే ముందుకెళ్తాం. ప్రభుత్వాన్ని ప్రజల ముందు నిలబెడుతం. ముఖ్యమంత్రి ఎన్నిరకాల అటెన్షన్ డైవర్షన్ పనులు చేసినా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేసేదాకా వదిలిపెట్టం. రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటాడుతూనే ఉంటం. -కేటీఆర్

- **ఏసీబీకి ఎంఏయూడీ సెక్రటరీ దానకిశోర్ ఫిర్యాదు**
- **54.88 కోట్లు దుర్వినియోగం చేశారని అభియోగం**
- **ఫార్ములా ఈ-కార్ రేసులో ఏసీబీ ఎఫ్ఐఆర్**
- **4 సెక్షన్ల కింద కేసు నమోదు.. త్వరలో నోటీసులు**
- **ఏ1గా కేటీఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్‌రెడ్డి**
- **విచారణకు 10 మంది అధికారులతో కూడిన బృందం!**
- **ముక్తకంఠంతో ఖండించిన నేతలు, మేధావులు**
- **రాజకీయకక్షతోనే కేసు: మాజీ మంత్రి హరీశ్‌రావు**
- **రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేకే: ఎమ్మెల్సీ కవిత**
- **బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మల దహనం**

హైదరాబాద్, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ) : కాంగ్రెస్ సర్కార్ కుటిల ప్రయత్నంతో ఫార్ములా ఈ-కార్ రేసులో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుపై కేసు నమోదైంది. ఈ-కార్ రేసింగ్‌లో రూ.54.88 కోట్లు దుర్వినియోగం చేశారనే అభియోగంతో కేటీఆర్‌పై ఎంఏయూడీ సెక్రటరీ దానకిశోర్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి ఫిర్యాదు చేశారు. ఈ కేసుపై ఇప్పటికే పథకం ప్రకారం గవర్నర్ అనుమతి సైతం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం.. ఐఏఎస్ దానకిశోర్‌తో ఫిర్యాదు చేయించి, అరెస్టు చేసేందుకు కుట్రలు పన్నిందని బీఆర్‌ఎస్ శ్రేణులు విమర్శిస్తున్నాయి. గవర్నర్ నుంచి అనుమతి లభించిన వెంటనే ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాలని మంగళవారం సీఎస్ శాంతి కుమారి ఏసీబీకి లేఖ › 2వ పేజీలో

## తప్పుచేయలే...భయపడేదే లే!

- **తెలంగాణ ప్రభుత్వం 55 కోట్లు కట్టింది**
- **ముట్టినట్టు ఎఫ్ఎంఎస్‌సీఐ కూడా చెప్పింది**
- **ఇందులో అవినీతి ఎక్కడిది? ఏసీబీ ఎందుకు?**
- **రేవంత్‌రెడ్డి సర్కారు 3వ ఇన్‌స్టాల్‌మెంట్ చెల్లించకనే ఫార్ములా ఈ రేస్ రద్దయ్యింది**
- **లాంగో- రేవంత్ భేటీని దాచిపెట్టారెందుకు?**
- **సీఎం ఎన్ని రకాల అటెన్షన్ డైవర్షన్ చేసినా హామీలు అమలు చేసేదాకా వదిలిపెట్టం**
- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్**

### రేవంత్ అక్రమ కేసులకు, అణచివేతలకు వెనుకడుగు వేయం

### రాష్ట్ర ప్రభుత్వ కుట్రలు ఆధారాలతో బట్టబయలు

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకు.. పర్యావరణ పరిరక్షణ కోసం ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకే మేము ఫార్ములా ఈ-రేస్ నిర్వహించినం. ఇందుకోసం 55 కోట్లు చెల్లించినం. ఈ మొత్తం ముట్టినట్టు ఫెడరేషన్ ఆఫ్ మోటార్ స్పోర్ట్స్ క్లబ్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎంఎస్‌సీఐ) వెల్లడించింది. ఇందులో అవినీతి ఎక్కడిది? అవినీతే లేనప్పుడు ఏసీబీ ఎందుకు? -కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ): ఫార్ములా-ఈ రేస్ విషయంలో తాను ఎలాంటి తప్పూ చేయలేదని, రాష్ట్ర ప్రభుత్వం తనపై అక్రమంగా కేసు నమోదు చేసినా భయపడే ప్రసక్తే లేదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. తాము తెలంగాణ ఉద్యమకారులమని, ఉద్యమ నాయకుడి › 3వ పేజీలో


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb FRESH CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 80 | 91 | 164 |
| | **Retail Live Bird kg** | **Skin Less kg** |
| | 113 | 186 |

Conditions Apply

Issued in the interest of consumers

